నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సూపర్ జూపిటర్**

గురుగ్రహానికి 6 రెట్లు పెద్దదైన 'సూపర్ జూపిటర్'ను నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ గుర్తించింది. ఈ వివరాలు 'నేచర్' జర్నల్‌లో జూలై 25న ప్రచురితమయ్యాయి. ఈ గ్రహం తన నక్షత్రం చుట్టూ ఒకసారి తిరగడానికి దాదాపు 100 నుంచి 250 ఏండ్లు పడుతుందని, భూమికి, సూర్యుడికి మధ్య ఉన్న దూరం కంటే ఈ గ్రహానికి, దాని నక్షత్రానికి మధ్య ఉన్న దూరం దాదాపు 15 రెట్లు అధికంగా ఉందని వారు భావిస్తున్నారు.

nipuna
Every Wednesday Free Supplement
03.
6 నవంబర్ 2024
పేజీలు 8

# నిబంధన 17ను అమలు చేసే లక్ష్యంతో 1976లో రూపొందించిన చట్టం?

## సామాజిక నిర్మితి, అంశాలు, ప్రభుత్వ విధానాలు

**టీజీపీఎస్సీ గ్రూప్-2, 3 & సీడీపీవో**

**1. రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం- 2017 లక్ష్యం?**
ఎ. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించడం
బి. వృద్ధుల సంక్షేమం కోసం అవసరమైన ఆర్థిక మద్దతు కోసం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫండ్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**2. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్- 2020 లక్ష్యం?**
ఎ. సొంత గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులకు ఉపాధి కల్పన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం
బి. కొవిడ్-19 సంక్షోభం వల్ల జీవనాధారాన్ని కోల్పోయిన మధ్య భారతదేశానికి చెందిన రాష్ట్రాల్లోని 116 జిల్లాల్లో సొంత గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులకు 125 రోజుల పాటు ఉపాధిని కల్పించడం
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**3. ప్రధాన మంత్రి విరాసత్ సంవర్ధన్ (పీఎం వికాస్) పథకం- 2022 లక్ష్యం కాని అంశం?**
1) మైనారిటీలు, చేతివృత్తుల సమూహాలకు సంబంధించిన సాంస్కృతికపరమైన, సాహిత్యపరమైన ఆధారాలను భద్రపరచడం
2) మైనారిటీలు, చేతివృత్తుల సమూహాలకు విద్య, వృత్తిపరమైన నైపుణ్యాలను అందించడం
3) మైనారిటీలు, చేతివృత్తుల సమూహాల కుటుంబాలకు చెందిన పాఠశాల విద్యను కొనసాగించలేక మధ్యలో బడిమానేసిన పిల్లలకు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా 8 నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించడం
4) మైనారిటీలు, చేతివృత్తుల సమూహాలకు చెందిన యువతకు సాంకేతిక, వృత్తి విద్యలను అందించడం

**4. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం- 2018 ....**
ఎ. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా పేర్కొన్న 'ఏ వ్యక్తినీ వెనుకబడనీయరాదు' సూత్రం ఆధారంగా ఆయుష్మాన్ భారత్‌ను రూపొందించారు
బి. జాతీయ ఆరోగ్య విధానం- 2017 ప్రధాన లక్ష్యమైన అందరికీ ఆరోగ్యం, సార్వజనీన ఆరోగ్య సదుపాయాల కల్పన లక్ష్యాన్ని సాధించడం కోసం ఆయుష్మాన్ భారత్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**5. దేశంలో ఉన్నత విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను రెట్టింపు చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించిన కార్యక్రమం?**
1) ఎడ్యుకేషన్ క్వాలిటీ అప్‌గ్రెడేషన్ అండ్ ఇంక్లూజివ్ ప్రోగ్రామ్
2) ఎడ్యుకేషన్ అప్‌గ్రెడేషన్ అండ్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్
3) ఎడ్యుకేషన్ ఎన్‌హాన్స్‌మెంట్ అండ్ ఇంక్లూజివ్ ప్రోగ్రామ్
4) ఎడ్యుకేషన్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రామ్

**6. సమగ్ర శిక్షా కార్యక్రమం- 2018 లక్ష్యం కానిది?**
1) పాఠశాల విద్యలోని అన్ని స్థాయిల్లో సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని సాధించడం
2) పాఠశాల విద్యలో సామాజిక, లింగపరమైన అసమానతలను తగ్గించడం
3) ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడం
4) విద్యాహక్కు చట్టం- 2009ను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్రాలకు అన్ని రకాల సహాయాన్ని అందించడం

**7. వృత్తిపరమైన కోర్సులను చదివేటట్లు వికలాంగులను ప్రోత్సహించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) జ్ఞాన్ ప్రభ 2) విజ్ఞాన్ ప్రభ
3) ప్రతిభ 4) ప్రతిరక్షణ్

**8. వికలాంగుల హక్కుల చట్టం- 2016కు సంబంధించి సరికాని అంశం?**
1) ఈ చట్టం ప్రకారం వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలి
2) ఈ చట్టం ప్రకారం విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ విషయంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలి
3) ఈ చట్టంలోని సెక్షన్ 86 ప్రకారం వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేకంగా జాతీయ నిధిని ఏర్పాటు చేయాలి
4) వికలాంగుల పట్ల అనైతిక ప్రవర్తన, వికలాంగులను హింసకు గురి చేసిన, అత్యాచారాలకు పాల్పడిన నిందితులకు ఈ చట్టం ప్రకారం 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు

**9. కిడ్నాపింగ్, మానవ అక్రమ రవాణా వంటి విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న బాలలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్?**
1) 1099 2) 1098
3) 1097 4) 1096

**10. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన బిల్లు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది?**
1) 106వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 105వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 104వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 107వ రాజ్యాంగ సవరణ చట్టం

**11. హైదరాబాద్ సంస్థానంలోని దళితుల సంక్షేమం కోసం నిజాం కాలంలో ఏర్పాటు చేసిన ఫండ్?**
1) షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ట్రస్ట్ ఫండ్
2) షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ ఫండ్
3) షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వికాస్ ఫండ్
4) షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్

**12. హైదరాబాద్ సంస్థానంలో దళితులను చైతన్యపరచడానికి భాగ్యరెడ్డి వర్మ 'మన్య సంఘం'ను స్థాపించగా అరిగె రామస్వామి స్థాపించిన సంస్థ?**
1) ఆది ఆంధ్ర మహాసభ
2) ఆదిహిందూ జాతీయోత్తన్నతి సభ
3) ఆది ఆంధ్ర జాతీయోన్నతి సభ
4) ఆదిహిందూ దళిత మహిళా సభ

**13. అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో పార్లమెంటులో జరిగిన సంఘటనలు ....**
ఎ. దేశంలోని మహిళలకు వారసత్వ హక్కులను, ఆస్తిహక్కును కల్పించడం, విడాకులు, వివాహ వ్యవస్థ నియంత్రణ వంటి అంశాలతో కూడిన హిందూ కోడ్ బిల్లును అంబేద్కర్ పార్లమెంటులో ప్రవేశ పెట్టారు
బి. హిందూ కోడ్ బిల్లును నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా వ్యతిరేకించడంతో అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రి పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్రంగా రిపబ్లికన్ పార్టీని స్థాపించాడు
పై వాటిలో సరైనదాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి



**14. జనతా ప్రభుత్వం నియమించిన బీపీ మండల్ కమిషన్ నివేదిక ప్రకారం దేశంలో వెనుకబడిన తరగతుల జనాభా?**
1) 50 శాతం 2) 52 శాతం
3) 53 శాతం 4) 54 శాతం

**15. భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూళ్ల ప్రత్యేకత?**
ఎ. గిరిజన హక్కుల పరిరక్షణ
బి. గిరిజన ఆస్తుల పరిరక్షణ
సి. గిరిజనుల సమగ్రాభివృద్ధి
డి. గిరిజనుల సాంస్కృతిక పరిరక్షణ
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి తప్పు, సి, డి సరైనవి
3) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
4) ఎ, బి, సి, డి సరైనవి

**16. అసోం, త్రిపుర, మిజోరం, మేఘాలయ రాష్ట్రాల ప్రత్యేకత ....**
1) భారత రాజ్యాంగంలోని 245 నిబంధన ప్రకారం ఏర్పాటైన రాష్ట్రాలు
2) 244(2) నిబంధన ప్రకారం షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతాలుగా ప్రకటించబడి, స్వయం ప్రతిపత్తి మండళ్లను, జిల్లా కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునే హక్కును కలిగి ఉన్న రాష్ట్రాలు
3) 244(1) నిబంధన ప్రకారం గిరిజన స్వయంప్రతిపత్తిగల విశిష్ట రాష్ట్రాలుగా ప్రకటించబడి, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని అందించాల్సి ఉంటుంది
4) 244(5) నిబంధన ప్రకారం గిరిజనుల విశిష్ట జీవనాన్ని సాంస్కృతిక అస్తిత్వాన్ని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి పరిరక్షించాల్సి ఉంటుంది

**17. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన?**
1) 338 2) 339 3) 337 4) 345

**18. రాజ్యాంగంలోని నిబంధన 17ను అమలు చేసే లక్ష్యంతో 1976లో రూపొందించిన చట్టం?**
1) దళిత హక్కుల పరిరక్షణ చట్టం
2) దళిత బహుజనుల అంటరానితనం నిషేధ చట్టం
3) పౌరహక్కుల పరిరక్షణ చట్టం
4) పౌర, సామాజిక, దళిత హక్కుల పరిరక్షణ చట్టం

**19. విద్యాహక్కు చట్టం-2009కు సంబంధించి సరికాని అంశం?**
1) ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసుగల బాలలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యనందించాలి
2) ఈ చట్టం ద్వారా ప్రాథమిక విద్యలో 100 శాతం నమోదు నిష్పత్తిని సాధించడం ప్రధాన లక్ష్యం
3) ఈ చట్టాన్ని అమలు చేయడం వల్ల బాల కార్మిక వ్యవస్థ, వెట్టి, జోగిని వ్యవస్థ వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది
4) ఈ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 20 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాలి

**20. దేశంలోని హిందువుల్లో ఏక వివాహానికి మాత్రమే అనుమతిస్తూ విడాకుల విషయంలో భార్యాభర్తలిద్దరికీ సమానమైన హక్కులను కల్పించిన చట్టం?**
1) ప్రత్యేక వివాహ చట్టం- 1954
2) హిందూ వివాహ చట్టం- 1955
3) హిందూ వివాహ విడాకుల చట్టం- 1956
4) హిందూ మహిళల రక్షణ చట్టం- 1956

**21. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన లక్ష్యం కానిది?**
1) పంట దిగుబడి గణాంకాలపై ఆధారపడి బీమా సదుపాయం కల్పించడం
2) గత మూడు సంవత్సరాల పంట దిగుబడి సమాచారం ఆధారంగా బీమా కల్పన
3) గ్రామ బీమా విభాగం కింద స్థూల పంట విస్తీర్ణంలో 25 శాతం కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంట ఉన్న గ్రామాలు మాత్రమే గుర్తించబడతాయి
4) చిన్న, సన్న కారు రైతులు వాణిజ్య పంటలకు నష్టం కలిగిన సందర్భంలో పంట పెట్టుబడిలో 50 శాతం వరకు బీమా సదుపాయాన్ని తక్షణమే అందించడం

**22. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024 ప్రకారం రాష్ట్ర నికర వ్యయంలో అభివృద్ధి వ్యయం శాతం?**
1) 70 2) 72 3) 74 4) 76

**23. స్టేట్‌మెంట్స్**
ఎ. 2023-24లో తెలంగాణలో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం రూ.3.47 లక్షలు. ఇది జాతీయ తలసరి ఆదాయం రూ.1.83 లక్షల కంటే 1.64 శాతం ఎక్కువ
బి. రియల్ టైమ్ డిజిటల్ అథెంటిఫికేషన్ ఆఫ్ ఐడెంటిటీ అనేది ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ లబ్ధిదారులను ఎంపిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన సాంకేతిక ఆధారిత వ్యవస్థ
పై వాటిలో సరైనదాన్ని గుర్తించండి?
1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**24. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రగతి పద్దులో ఎంత శాతం నిధులను షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధికి కేటాయించారు?**
1) 20 2) 21 3) 22 4) 23

**25. సామాజిక, ఆర్థిక రంగాల్లో మహిళల వ్యవస్థాపకతను ప్రజాస్వామ్యీకరించడం లక్ష్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు సాంకేతిక, ఆర్థిక ప్రభుత్వం, విధాన మద్దతును అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కేంద్రం?**
1) WE - Hub 2) We-Centre
3) We-efforts
4) We-Developmet

**26. రాష్ట్రంలోని పేదలు ఏ చౌకధరల దుకాణం నుంచైనా వారికి అవసరమైన నిత్యావసర సరకులను తీసుకునే అంతర్గత వెసులుబాటును కల్పించే లక్ష్యంతో ఆన్‌లైన్ విధానంలో నిత్యావసర సరకులను పంపిణీ చేసేందుకు చౌకధర దుకాణాల్లో ఏర్పాటు చేసిన పరికరాలు?**
1) ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ గూడ్స్ పరికరాలు
2) ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ పరికరాలు
3) ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ పర్చేజ్ పరికరాలు
4) ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ పీడీఎస్ పరికరాలు

**27. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అందించిన పౌర సేవలను అంచనా వేయడానికి ఏర్పాటు చేసిన వేదిక?**
1) e Weapon 2) e Taal
3) e Welfare 4) e Mack

**28. సిటిజన్ బడ్డీ అనేది ....**
1) తెలంగాణ సంక్షేమ శాఖ పేదలకు ఆర్థిక సహాయం అందించడానికి దోహదపడే ఆండ్రాయిడ్ యాప్
2) తెలంగాణ మున్సిపల్ శాఖ ప్రజలకు మున్సిపల్ సేవలను మరింత చేరువచేసే లక్ష్యంతో రూపొందించిన ఆండ్రాయిడ్ యాప్
3) తెలంగాణ గిరిజన మంత్రిత్వ శాఖ గోండ్‌లు, చెంచులు వంటి ఆదిమ తెగల వివరాలను సేకరించడానికి రూపొందించిన ఆండ్రాయిడ్ యాప్
4) తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ బీసీ కులాల వివరాలను సేకరించడానికి రూపొందించిన ఆండ్రాయిడ్ యాప్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-4, | 4-3, |
| 5-1, | 6-3, | 7-1, | 8-1, |
| 9-2, | 10-1, | 11-1, | 12-2, |
| 13-4, | 14-2, | 15-4, | 16-2, |
| 17-1, | 18-3, | 19-4, | 20-2, |
| 21-4, | 22-3, | 23-3, | 24-4, |
| 25-1, | 26-2, | 27-2, | 28-2, |

**నూతనకంటి వెంకట్**
పోటీపరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
తెలంగాణ గ్రూప్-1
అధికారుల సంఘం
9849186827

